వినాయక చవితి శుభాకాంక్షలు

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 6: వినాయక చవితి పండుగను సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా నవరాత్రులను జరుపుకోవాలని సూచించారు.

చెరువుల వద్ద పర్యవేక్షణ

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 6 : వినాయక నిమజ్జనాలకు జిల్లాలోని 17 చెరువుల వద్ద ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నోడల్ అధికారులు తమ పరిధిలోని వినాయక మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. చెరువుల వద్ద ప్రత్యేక అధికారులు పోలీస్, జీహెచ్ఎంసీ, మున్సిపల్, కరెంట్, అగ్నిమాపక తదితర శాఖల అధికారుల సమన్వయంతో నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

శామీర్‌పేట, సెప్టెంబర్ 6 : మిస్సింగ్ కేసును శామీర్‌పేట పోలీసులు గంటలోనే ఛేదించారు. సీఐ శ్రీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం ..శామీర్‌పేటలోని క్రిస్టిన్ ఆశ్రమం నుంచి బాలుడు కనిపించకుండా పోయాడని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే సీఐ శ్రీనాథ్ నేతృత్వంలో మూడు బృందాలుగా ఏర్పడి పెట్రోలింగ్ చేసి బాలుడి ఆచూకీ తెలుసుకొని అతడిని ఆశ్రమ అధికారులకు అప్పగించారు. వేగంగా సంఘటన స్థలికి చేరుకుని బాలుడిని కనుగొన్న పోలీస్ అధికారులను ఆశ్రమ సిబ్బంది అభినందించారు.

మట్టి వినాయకులను పూజిద్దాం

మల్లాపూర్‌లో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, సెప్టెంబర్ 6 : వినాయక చవితిని పురస్కరించుకొని మల్లాపూర్ వార్డు కార్యాలయం ఆవరణలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాలనీవాసులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి రాజుగౌడ్ పాల్గొన్నారు.

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ వార్డు కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

రామంతాపూర్: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తిప్పని సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో రామంతాపూర్ డివిజన్ అరవిందనగర్‌లో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. నాయకులు శ్రీనివాస్,లక్ష్మమ్మ, సంతోష్, జగదీశ్, బుర్రా మహేందర్,మల్లేశ్‌యాదవ్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్: చిలుకానగర్‌లో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఏదుల కొండల్ రెడ్డి, జగన్, శ్రీనివాస్, చేర్యాల శ్రీనివాస్, బాణాల నారాయణ్ రెడ్డి, రామాంజనేయులు, రవీందర్‌గౌడ్, ఎండీ హనీఫ్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి వినాయకులను ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీమాధవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఎస్సై చిరంజీవి,ఎస్ఐ నరేశ్, స్థానికులు నర్సింహ, యాబీచారి, భరత్‌రెడ్డి, తీగవితల్‌రావు, శ్రీనివాసాచారి,రఘురాములు,సుబ్బారెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన ఆధ్వర్యంలో వార్డు కార్యాలయంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్‌లో కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి మట్టివిగ్రహాలను పంపిణీ చేశారు.

బోడుప్పల్: మట్టి గణపతులను పూజిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షించి ప్రకృతి ఆరాధకులు కావాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బోడుప్పల్ చెంగిచర్ల 3వ డివిజన్ పరిధిలోని చార్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టిగణపతులను పంపిణీ చేశారు.

మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మేయర్ తోటకూర అజయ్‌యాదవ్

దమ్మాయిగూడలో 12వ వార్డులో మట్టి గణపతులను అందజేస్తున్న కౌన్సిలర్ పాండాల అనురాధ యాదగిరిగౌడ్

సంస్కృతి టౌన్‌షిప్‌లో మట్టి వినాయకులను అందజేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి

హబ్సిగూడ లో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ చేతన

నాచారంలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

రామంతాపూర్‌లో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు సంపత్‌కుమార్

చిలుకానగర్‌లో మట్టి వినాయకులను పంపిణీచేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి

కాలనీల అభివృద్ధికి కృషి

కమ్యూనిటీహాలు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి

కాప్రా, సెప్టెంబర్ 6: కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ లక్ష్మీపురం కాలనీలో సీనియర్ సిటిజన్ కార్యాలయం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం జీఆర్‌రెడ్డినగర్ కాలనీలో రూ. 30లక్షలతో చేపట్టే కమ్యూనిటీ హాలు నిర్మాణం పనులకు కార్పొరేటర్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కోసం నిర్మించిన భవనాన్ని ప్రారంభించడం, కాలనీ వాసులకు కమ్యూనిటీహాలు భవనానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, లక్ష్మీపురం కాలనీ అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు బేతాల బాలరాజు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైనేజీ పనులు పరిశీలన

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సునీత

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 6 : గౌతంనగర్ డివిజన్ పరిధి వాణీనగర్‌లో సుమారు రూ.48లక్షల నిధులతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైనేజీ పనులను శుక్రవారం కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బాక్స్‌డ్రైనేజీ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ దివ్యజ్యోతి, సీనియర్ నాయకులు వెంకన్న, రాముయాదవ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న కళాకారులు

మేడ్చల్, సెప్టెంబరు 6 : వర్షాకాలంలో వ్యాధులపై మేడ్చల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు, సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సాంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రయాణికులు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారుల బృందం సభ్యులు బాలు, జోయతి, శాంతి, శోభ, రేణుక, సృజన, కిశోర్, నరేశ్, మున్సిపాలిటీ ఈఈ జ్ఞానేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 6 : మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌కుమార్, వైస్ చైర్మన్ మల్లేష్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మహిళలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు..

భక్తులు ఇబ్బందులు పడకుండా రాంపల్లి పెద్ద చెరువులో నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సూచించారు. మున్సిపల్ పరిధిలోని రాంపల్లి పెద్ద చెరువులో జరుగుతున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్, కమిషనర్ రాజేందర్ కుమార్, కౌన్సిలర్లు నాగేశ్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు అశోక్‌గౌడ్, డీఈ రఘు,అధికారులు రాంరెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఇంటింటికీ ఓటరు సర్వే..

ఇంటింటికీ ఓటరు సర్వే నిర్వహించాలని కమిషనర్ రాజేందర్ కుమార్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఇంటింటికీ ఓటరు సర్వే పై బీఎల్ఓలతో సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు 18, 19, 20 వార్డులలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా నిలిచి ఉన్న నీటిలో బ్లీచింగ్, టెమోఫాస్ స్ప్రే, ఆయిల్ బాల్స్ స్ప్రే నిర్వహించారు. మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు ,బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

శామీర్‌పేట, సెప్టెంబర్ 6 : సమాజ మార్పులో గురువుల బాధ్యత అత్యంత విలువైనదని ఎంపీడీవో మమతాభాయి అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శామీర్‌పేట ఎంపీడీవో సమావేశ మందిరంలో శుక్రవారం గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదన్నారు. శామీర్‌పేట మండలంలో 12, మూడుచింతలపల్లి మండలం నుంచి 5 మంది జిల్లా స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను ఈసందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వసంతకుమారి, ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

పీర్జాదిగూడ, సెప్టెంబర్: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని పర్వతాపూర్-పీర్జాదిగూడ రోడ్డు విస్తరణ పనులను డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్,అధికారులతో కలిసి మేయర్ అమర్‌సింగ్ శుక్రవారం పరిశీలించారు. పనుల్లో జరుగుతున్న జాప్యంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న విద్యుత్ పోల్స్‌ను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌గౌడ్, దేవేందర్ గౌడ్, మహేశ్, కృష్ణ, దేవేందర్‌గౌడ్, పరమేశ్, కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్‌రెడ్డి, హెచ్ఎండీఏ వేణుగోపాల్, డీఈ సాయినాథ్‌గౌడ్, మేనేజర్ తిరుపతి పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న మేయర్ అమర్‌సింగ్, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్

క్షీరాభిషేకం

మేడ్చల్, సెప్టెంబరు 6 : కొత్త పింఛన్ విధానాన్ని వ్యతిరేకించి, యూనిఫైడ్ పింఛన్ విధానాన్ని సాధించడంలో సుదీర్ఘ పోరాటం చేసిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేస్ ప్రధాన కార్యదర్శి, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య చిత్ర పటానికి శుక్రవారం మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో క్షీరాభిషేకం చేశారు. హైదరాబాద్ డివిజన్ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యదర్శి కేవీర్ ప్రసాద్, కో ఆర్డినేటర్లు అశోక్, గిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ శాఖ కార్యదర్శి తులసి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఘట్‌కేసర్,సెప్టెంబర్ 6: పోచారం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు చైర్మన్ కొండల్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఇస్మాయిల్‌ఖాన్‌గూడ,యంనంపేట్,అన్నోజిగూడలో మొత్తం రూ.65 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.22.50లక్షలతో సీసీ రోడ్డుకు, యనంపేట్‌లో రూ.15 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు, అన్నోజిగూడలో ఎల్‌టీపీసీ చౌరస్తా నుంచి రాజీవ్ గృహకల్ప వరకు రూ.30లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వైస్ చైర్మన్ రెడ్యానాయక్,కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

పురుషోత్తం ప్రసాద్‌కు సన్మానం

మేడ్చల్, సెప్టెంబరు 6 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఈసీఈ హెచ్‌వోడీ పురుషోత్తం ప్రసాద్ ఉత్తమ అధ్యాపకుడిగా రాష్ట్ర స్థాయిలో పురస్కారం లభించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కౌన్సిలర్ ఫర్ స్కిల్స్ అండ్ కంపెటెన్సీస్ సంస్థ ఇచ్చిన అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. పురుషోత్తమ ప్రసాద్ ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం శుక్రవారం కళాశాలలో ఘనంగా సత్కరించారు. మైసమ్మగూడలోని సేయింట్ పీటర్స్ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, అధ్యాపకులు శ్రీకాంత్, డాక్టర్ సరిత, నరేంద్ర, డాక్టర్ సోనా దేవీలకు వివిధ విభాగాలలో అవార్డులు వచ్చాయి. కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, పరిపాలన డైరెక్టర్ అనురాగ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

మట్టి విగ్రహాలే మేలు

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 6 : పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు ఎంతో మేలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సంగి రమేశ్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్,ఎకో క్లబ్ సంయుక్తంగా విద్యార్థులతో మట్టి విగ్రహాలను తయారు చేయించారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు పరిశీలన

కొత్త చెరువు పాండ్‌ను పరిశీలిస్తున్న డీసీపీ కోటిరెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 6: నిమజ్జనాలు శాంతియుతంగా నిర్వహిస్తామని డీసీపీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్‌లోని వినాయక విగ్రహాల నిమజ్జనం కొత్త చెరువు పాండ్‌ను ఏసీపీ పరిశీలించారు. మల్కాజిగిరి సర్కిల్‌లోని సఫిల్‌గూడ చెరువును మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరిశీలించారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్, వెంకటాపురంలో కార్పొరేటర్లు సబితాకిశోర్, ప్రేమ్‌కుమార్ మట్టివినాయకులను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్, డీఈ శ్రీకాంతి, ఏఈ లక్ష్మి , నాయకులు వెంకటేశ్‌యాదవ్, జీఎన్‌వీ సతీశ్ కుమార్, శ్రీనివాస్, గుండా నిరంజన్, అనిల్‌కిశోర్ పాల్గొన్నారు.

క్రీడా పోటీలను వినియోగించుకోవాలి

శామీర్‌పేట, సెప్టెంబర్ 6 : విద్యార్థులు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) జోనల్ లెవల్ క్రికెట్ సెలక్షన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని శామీర్‌పేట మండల జోనల్ కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. శామీర్‌పేట మండలం బొమ్మరాశిపేటలోని శాంతినికేతన్ విద్యాలయ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఈ నెల 9న ఎస్‌జీఎఫ్ అండర్-14, 17 విభాగాల్లో బాలుర విభాగంలో సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒక్కో పాఠశాల నుంచి అండర్-14 లో నలుగురు, అండర్-17లో నలుగురికి మాత్రమే పాల్గొనే అవకాశం ఉందన్నారు వివరాలకు 9666591551 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII ఆఫ్ 1951 క్రింద నెలకొల్పబడినది)
రంగారెడ్డి (వెస్ట్) శాఖ

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద నోటీసు
అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూతో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా

Ref. No: AFC/Sarfaesi Act Notice/Rule 8(6)/2024-25/ **తేది: 06-09-2024**

వీరికి, **రుణగ్రహీత:**
M/s. రెడ్డీస్ పాలిమర్స్ ప్రాసెసింగ్ లిమిటెడ్, సర్వే నెం. 15, సూరారం (గ్రా), కుత్బుల్లాపూర్ (మం), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. **శ్రీ చలపతి రావు సూర్యదేవర తండ్రి శ్రీ ఎస్.కోటేశ్వర రావు,** నివాసం: ఫ్లాట్ నెం.జి2, ప్లాట్ నెం.48 మరియు 49, సాయికృష్ణ టవర్స్, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, శ్రీ జొన్నల శివ రామ కృష్ణా రెడ్డి తండ్రి శ్రీ జె.సుబ్బారెడ్డి, నివాసం: ప్లాట్ నెం.30, గ్రీన్ అవెన్యూ, నిజాంపేట్ రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.
డియర్ సర్/మేడమ్,
విషయం: **M/s. రెడ్డీస్ పాలిమర్స్ ప్రాసెసింగ్ లిమిటెడ్** యొక్క రుణ ఖాతాలో బకాయి మొత్తం చెల్లించుట కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద తుది ప్రకటన.
రిఫరెన్స్: 1) రుణ ఖాతా నెం: 75863001, 2) డిమాండ్ నోటీసు తేది: 31-12-2018,
3) స్వాధీనతా ప్రకటన తేది: 09-08-2019- **M/s. రెడ్డీస్ పాలిమర్స్ ప్రాసెసింగ్ లిమిటెడ్** యొక్క రుణ ఖాతాలో బకాయిలను తిరిగి చెల్లించనందువల్ల, రుణ ఖాతా NPAగా వర్గీకరించబడినది.
SARFAESI చట్టం, 2002లోని నిబంధనల క్రింద APSFC అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 60 రోజులలోగా రుణ బకాయి మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించాల్సిందిగా డిమాండ్ చేస్తూ పైన తెలిపిన రిఫరెన్స్ (2) క్రింద SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేశారు. పైన తెలిపిన రిఫరెన్స్ (2) క్రింద నోటీసు జారీ చేసినప్పటికీ, రుణ బకాయి చెల్లించలేదు. అందువల్ల, దిగువ సంతకందారు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు మరియు పైన తెలిపిన రిఫరెన్స్ (3) క్రింద SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద నోటీసు జారీ చేశారు. పైన తెలిపిన రిఫరెన్స్ (3) క్రింద నోటీసు జారీ చేసినప్పటికీ కూడా, రుణగ్రహీత/ష్యూరిటీ రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు జారీ తేదీ నుండి 30 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో పై రిఫరెన్స్ (2) క్రింద నోటీసులో తెలిపిన రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించనట్లయితే, SARFAESI చట్టం, 2002 మరియు SI(E) రూల్స్, 2002లోని నిబంధనల క్రింద క్యాప్టివ్ యూనిట్ యొక్క రుణ ఖాతాలో రుణ బకాయి మొత్తాన్ని రాబట్టుకొనుటకు ఆస్తుల అమ్మకం కొరకు తదుపరి చర్యలను అధీకృత అధికారి చేపడతారని రుణగ్రహీత/ష్యూరిటీని హెచ్చరిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.
కొల్లెటరల్ సెక్యూరిటీ ఆస్తి యొక్క రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలియజేయబడినది: (రూ. లక్షల్లో)

క్ర.సం.	ఆస్తి వివరణ	రిజర్వు ధర	బయానా మొత్తం
1	మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ (మం), సూరారం (గ్రా) వద్దగల సర్వే నెం. 29 ద్వారా కవర్ చేయబడిన D.No. 2-158 కలిగిన షెడ్‌తోసహా ఎ. 1-26 గుంటలు లేదా 7986 చ.గజాల విస్తీర్ణపు భూమిలో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్, దానిపై నిర్మించిన/ నిర్మించబోయే భవనాలతో. **సరిహద్దులు:** ఉత్తరం: రోడ్, దక్షిణం: సర్వే నెం. 27, తూర్పు: రోడ్ మరియు పడమర: సర్వే నెం. 28.	894.44	111.80

సం/- అధీకృత అధికారి
(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ)